ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 03.04.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వక్ఫ్ ఆస్థుల క్రమబద్దీకరణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, సామాజిక సంక్షేమానికి ప్రోత్సాహం కోసం ఉద్దేశించిన 2025 సవరణ బిల్లుపై రాజ్యసభలో చర్చ జరుగుతోంది.
2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ థాయ్ ప్రధానమంత్రి పాటాంగ్ టార్న్ షినవత్రా మధ్య బ్యాంకాక్ లో ఈ మధ్యాహ్నం జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో ఆరు ఒప్పందాలు కుదిరాయి.
3. ప్రస్తుత భూ వ్యూహాత్మక అస్థిరతలను దృష్టిలో పెట్టుకుని దీర్ఘ కాలిక, స్వల్పకాలిక సవాళ్ల కోసం సాయుధ బలగాలు సంసిద్ధం కావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్ లో భాగంగా ఈరోజు కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నరకు ప్రారంభమవుతుంది.

**REV. EVE. RS-WAQF**

వక్ఫ్ ఆస్థుల క్రమబద్దీకరణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, సామాజిక సంక్షేమానికి ప్రోత్సాహం కోసం ఉద్దేశించిన 2025 సవరణ బిల్లుపై రాజ్యసభలో చర్చ జరుగుతోంది. ముస్లీం మహిళలు ముఖ్యంగా వితంతువులు, విడాకులు తీసుకున్న మహిళల సామాజిక ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేందుకు కూడా ఈ బిల్లు దోహదపడుతుంది. వక్ఫ్ బోర్డ్ లో వివిధ ముస్లీం

వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించి, ఉత్తమ పరిపాలన సాగేలా నిర్ణయాలు తీసుకునేందుకు మరింత సమ్మిళితంగా మార్చే లక్ష్యంతో ఈ బిల్లును రూపొందించారు. మైనారిటి వర్గాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు రాజ్యసభలో బిల్లును ప్రవేశపెడుతూ... అందరు భాగస్వాములతో అలాగే సంయుక్త పార్లమెంటరీ కమిటీతో సమగ్ర సంప్రదింపులు జరిపాక ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుకు మద్దతివ్వాల్సిందిగా ప్రతిపక్ష పార్టీలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

**సౌండ్ బైట్ ... కిరణ్ రిజీజు**

ఈ చర్చలో పాల్గొంటూ కాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ సయ్యద్ నాజీర్ హుస్సేన్.... ఈ బిల్లు తప్పుదోవ పట్టించే బిల్లని, మతపరమైన ఏకీకరణతో విభజన తీసుకురావడానికి ఉద్దేశించిందని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ ప్రజలను విభజిస్తోందని దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వ కాలంలో వక్ఫ్ కౌన్సిల్ కు నిధులు కేటాయించలేదని, కౌన్సిల్ సభ్యులకు జీతాలు చెల్లించలేదని ఆరోపించారు. డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతున్నప్పుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షా అడ్డుతగులుతూ... ప్రతిపక్షం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని అన్నారు. డిఎంకే సభ్యుడు తిరుచ్చి శివ, టిఎంసి సభ్యుడు మహమ్మద్ నదిముల్ హక్, ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యుడు సంజయ్ సింగ్, ఆర్జెడీ సభ్యుడు ప్రొఫెసర్ మనోజ్ కుమార్ ఝా, తదితరులు 2025 వక్ఫ్ సవరణ బిల్లును విమర్శించారు.

**NSD**

**FUR REV EVE PM-THAILAND VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ థాయ్ ప్రధానమంత్రి పాటాంగ్ టార్న్ షినవత్రా మధ్య బ్యాంకాక్ లో ఈ మధ్యాహ్నం జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో ఆరు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో ఐటి, మ్యారిటైం, ఎంఎస్ఎంఈ, హస్తకళలు, చేనేత రంగాలు ఉన్నాయి. ఉభయ వర్గాలు భారత్, థాయిలాండ్ ద్వైపాక్షిక భాగస్వామ్యంపై చర్చించి పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాయి. అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశం సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికింది. ద్వైపాక్షిక చర్చల అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో నరేంద్రమోదీ భారత్, థాయిలాండ్ భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యానికి పెంచనున్నట్లు చెబుతూ

**సౌండ్ బైట్ మోదీ**

ఈ చర్చల్లో భాగంగా భారత్ లోని ఈశాన్య రాష్ట్రాలు థాయిలాండ్ మధ్య పర్యాటకం, సాంస్కృతిక, విద్య రంగాలలో సహకారంపై దృష్టి సారించినట్లు భారత ప్రధానమంత్రి చెప్పారు. అలాగే పరస్పర వాణిజ్యం, పెట్టుబడులు, వర్తక మార్పిడిల పై కూడా ఇరువురు నేతలు చర్చించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, చేనేత, హస్తకళల రంగాలలో సహకారంపై కూడా ఒప్పందాలు కుదిరినట్లు నరేంద్రమోదీ తెలిపారు. భారత్, థాయిలాండ్ ల మధ్య శతాబ్దాలుగా గాఢమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాలు ఉన్నాయని, బౌద్ధం వ్యాపించడం వల్ల ఇరు దేశ ప్రజల మధ్య సంబంధాలు విస్తరించాయని అయిథాయ కు నలంద విశ్వ విద్యాలయానికి మధ్య పండితులు వచ్చి పోతుండేవారని నరేంద్రమోదీ తెలియజేస్తూ...

**సౌండ్ బైట్ ... మోదీ**

కాగా, రేపు జరిగే బిమ్ స్టిక్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ థాయిలాండ్ లో రెండు రోజుల పర్యటనకై వెళ్లారు.

**NSD**

## PM- THANKS- THAI GIFT

సజ్జయ శబ్ద సంచిక పేరుతో థాయిలాండ్ ప్రభుత్వం వెలువరించిన పవిత్ర ప్రపంచ తిపిటక శబ్ద, ఉచ్చారణ గ్రంధాన్ని **ఆ దేశ ప్రధానమంత్రి** పాటాంగ్ టార్న్ షినవత్రా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి బహుకరించారు. 2016 లో థాయిలాండ్ రాజు 11వ రామాగా పిలిచే భూమి బోల్ అదుల్య దేజ్, రాణి సిరికిత్ 70 ఏళ్ల పరిపాలన స్మారకార్థం ఈ పవిత్ర గ్రంధాన్ని వెలువరించారు. భగవాన్ బుద్ధ బోధనలతో కూడిన ఈ పవిత్ర గ్రంధంలో పాలీ తిపిటకు చెందిన 9 లక్షలకు పైగా ఖచ్చితమైన అక్షరాల ఉచ్చరణ ఉంది. ఈ బహుమతి స్వీకరిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ థాయిలాండ్ ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

### LS - RAHUL - ANURAG

లోక్‌సభలో ఈరోజు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశ వాస్తవ నియంత్రణ రేఖ వద్ద ఉన్న అంశాలను , భారతదేశంపై అమెరికా విధించిన పరస్పర సుంకా ల అంశా న్ని

ప్రస్తావించారు. జీరో అవర్ లో ఈ అంశాల్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధి వాస్తవాధీన రేఖ వెంబడి యథా పూర్వ స్థితి ఉండాలని , భారతదేశం తన భూమిని తిరిగి పొందాలని అన్నారు. అమెరికా, భారత్ ల మధ్య పరస్పర సుంకా ల వల్ల , ఆటో, ఔషధ పరిశ్రమలు అలాగే వ్యవసాయ రంగాలు నష్టపోతాయని రాహుల్ గాంధీ అన్నారు. అమెరికా నిర్ణయంపై భారత ప్రభుత్వం తన చర్యను స్పష్టం చేయాలని ఆయన కోరారు.

**NSD**

**RAJNATH-ARMY CONFERENCE**

ప్రస్తుత భూ వ్యూహాత్మక అస్థిరతలను దృష్టిలో పెట్టుకుని దీర్ఘ కాలిక, స్వల్పకాలిక సవాళ్లు ఎదుర్కొనేందుకు సాయుధ బలగాలు సంసిద్ధంగా ఉండాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు సైనిక కమాండర్ల అత్యున్నత ద్వైవార్షిక సదస్సులో రక్షణ శాఖ మంత్రి మాట్లాడుతూ... భవిష్యత్తులో జరిగే సంప్రదాయబద్ధ యుద్ధాలలో హైబ్రీడ్ వార్ ఫేర్ తో పాటు సంప్రదాయేతర యుద్ధ నైపుణ్యాల అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భవిష్యతులో జరిగే ఘర్షణలలో సైబర్, సమాచార, కమ్యూనికేషన్, వాణిజ్య, ఆర్థిక అంశాలు విడదీయలేని అంశాలుగా ఉన్నాయని చెప్పారు. ఈ అవసరాన్ని బట్టి సాయుధ బలగాలు తమ వ్యూహాలను రూపొందించుకోవాలని కోరారు. దేశ ఉత్తర సరిహద్దుల వెంబడి పరిస్థితుల గురించి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... అక్కడ సాయుధ బలగాల మనో ధైర్యాన్ని, ధృడమైన సంకల్పాన్ని, అప్రమత్తతను అభినందిస్తూ... ఈ వైఖరి కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత భద్రతా పరిస్థితులు, సరిహద్దు వెంబడి పరిస్థితి, ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లపై చర్చిస్తున్నారు. ఈ సమావేశం రేపు ముగుస్తుంది.

**NSD**

**IMD-వాతావరణ**

అండమాన్, నికోబార్ దీవులు , తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కేరళ, మాహే, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ సూచించింది. దేశ రాజధానిలో కనిష్ట ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉందని , రాబోయే 4-5 రోజుల్లో దేశంలోని ఏ ప్రాంతంలోనూ గణనీయమైన వేడిగాలులు వీచే అవకాశం లేదని IMD సీనియర్ శాస్త్రవేత్త R. K. జెనామణి ఆకాశవాణి కి తెలిపారు.

**సౌండ్ బైట్ ... శాస్త్రవేత్త R. K. జెనామణి**

**NSD**

**IPL T20:**

ఐపీఎల్ టీ20 క్రికెట్ లో భాగంగా ఈరోజు కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**SC-HCU**

హైదరాబాద్ కంచ గచ్చిబౌలీలో వివాదస్పద నాలుగు వందల ఎకరాల భూమిలో తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఒక్క చెట్టును కూడా నరకవద్దని సుప్రీంకోర్ట్ – రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కాగా, హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఉన్న కంచ గచ్చిబౌలీలో తవ్వకాలు, చెట్ల నరికివేతను నిలిపివేయాలని రాష్ట్ర హైకోర్ట్ ప్రభుత్వానికి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 24 గంటల్లోపు జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ స్టే ఉత్తర్వు జారీ చేసింది. కాగా, ఈ భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ TGIIC కి ప్రభుత్వం కేటాయించింది. అయితే ఈ అంశంపై హైకోర్టులో విచారణ కొనసాగుతోందని స్పష్టం చేస్తూ సుప్రీంకోర్టు ఈ సాయంత్రం నాటికి ఆ స్థలాన్ని సందర్శించి తమకు మధ్యంతర నివేదిక సమర్పించాలని తెలంగాణ హైకోర్ట్ జ్యుడిషియల్ రిజిస్ట్రార్ ను అదేశించింది.

**DESK**

**GAURAV EP-I 03.04.2025**

**FUR REV EVE PM-THAILAND VISIT**

India and Thailand today signed six agreements for cooperation in various fields including IT, maritime, MSME, handicraft and handloom sectors. The agreements were exchanged following bilateral talks between Prime Minister Narendra Modi and his Thai counterpart Paetongtarn Shinawatra at Bangkok this afternoon. Both sides reviewed the progress of the entire gamut of bilateral relations and discussed ways to add greater momentum to the India-Thailand bilateral partnership and exchanged views on regional and multilateral issues. Prime Minister Modi recieved ceremonial guard of honour. In his joint statement following the bilateral talks, Prime Minister Modi announced the decision to elevate India-Thailand relationship to a Strategic Partnership. He underlined that Thailand has a special place in India's 'Act East' policy and Indo-Pacific vision. Mr Modi said they discussed establishing a 'strategic dialogue' between security agencies of both nations.

**(S/B PM MODI)**

Mr Modi said that during the talks, both sides emphasized cooperation in the fields of tourism, culture and education between North-East India and Thailand. Both leaders also discussed increasing mutual trade, investment and exchange between businesses. Prime Minister Modi pointed out that agreements have also been made for cooperation in MSME, handloom and handicrafts.

He stressed that India is in full support of India ASEAN unity and ASEAN centrality. He also said that India and Thailand support and Indo-Pacific that is free, open and inclusive.

Prime Minister elaborated that centuries-old ties between India and Thailand are linked by deep cultural and spiritual threads. He said the spread of Buddhism connected people of the two nations and there has been an exchange of scholars from Ayutthaya to Nalanda. He highlighted that the story of Ramayana is deeply rooted in Thai folk life and the influence of Sanskrit-Pali is still visible in languages and traditions today.

**(S/B PM MODI)**

Mr Modi expressed condolences on behalf of the people of India for the loss of life in the recent earthquake and wished a speedy recovery for the injured. He aso expressed gratitude to Prime Minister Shinawatra for the welcome and hospitality extended to him. Mr Modi is on

two-day visit to Thailand to participate in the 6th BIMSTEC Summit **to be held tomorrow**. Upon his arrival in Thailand this morning, Mr Modi was received by Deputy Prime Minister and Minister of Transport Suriya Jungrungreangkit at the airport.

**<><>SUPARNA/PALLAVI/1624 HRS**

**GAURAV EP-I 03.04.2025**

**PM- THAI GIFT**

Prime Minister Narendra Modi was presented with the Holy Scriptures: "World Ti-pitaka: Sajjhaya Phonetic Edition" by his Thai counterpart Paetongtarn Shinawatra at Bangkok today. It was brought out by the Thai government in 2016 to commemorate King Bhumibol Adulyadej (Rama IX) and Queen Sirikit of Thailand's 70-year reign. The Holy Scriptures is a compilation of Lord Buddha's teachings with accurate pronunciation of the Pali Tipiṭaka's over nine million syllables. Thai Government has presented it as a "Gift of Peace and Wisdom for All" from the Kingdom of Thailand to more than 30 countries.

**<><>RAHISUDDIEN/1705 HRS**

**GAURAV EP-I 03.04.2025**

**PM- THANKS- THAI GIFT**

Prime Minister Narendra Modi has expressed gratitude to his Thai counterpart Prime Minister Paetongtarn Shinawatra for giving him a copy of the Tipitaka in Pali. He also termed it as a special gesture for him. In a social media post, Mr. Modi said that Pali is indeed a beautiful language, carrying within it the essence of Lord Buddha's teachings. He added, the Indian Government had conferred the status of Classical Language on Pali last year. People from all over the world have appreciated this decision and it has also encouraged research as well as study on this language.

**<><>RAHISUDDIEN/1755 HRS**

**GAURAV EP-I 03.04.2025**

**RAJNATH-ARMY CONFERENCE**

Defence Minister Rajnath Singh today highlighted the present geo-strategic uncertainties, stressing the need for the armed forces to prepare for both long-term and short-term challenges. The Minister made these remarks while addressing the Army Commanders' Conference, an apex-

level biannual event, which is underway in New Delhi till tomorrow. Mr. Singh highlighted that unconventional and asymmetric warfare, including hybrid warfare, will be part of future conventional wars. He further noted that cyber, information, communication, trade, and finance have all become inseparable parts of future conflicts. Mr. Singh said that this necessitates the Armed Forces to consider all these facets while planning and formulating strategies.

Regarding the current situation along the northern borders, Mr. Singh expressed full confidence in the troops and complimented the Armed Forces for standing firm and vigilant, and that the same should continue. Referring to the situation along the western borders, the Defence Minister said that the synergised operations in the Union Territory of Jammu and Kashmir are contributing to increased stability in the region, and that the same should remain. During the event, the Indian Army's apex leadership comprehensively deliberated upon all aspects of the existing security scenarios, the situation along the borders, in the hinterland, and the challenges for the present security apparatus.

**<><>PALLAVI/1723 HRS**

**MANOGYAN DP-I 03.04.2025**
**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall likely at isolated places over the Andaman and Nicobar Islands, Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, Mahe, and Karnataka today. Talking exclusively to Akashvani News, IMD senior scientist R. K. Jenamani has shared that the minimum temperature over the national capital is likely to rise, and there is no significant heat wave predicted in any part of the country during the next 4-5 days.

**[S/B- JENAMANI IN GNR MAIL]**

**<><><>PRIYA/1326HRS**

**MANOGYAN DP-II 03.04.2025**
**DAY IPL T20 CRICKET**

In IPL T20 Cricket, Kolkata Knight Riders will face Sunrisers Hyderabad at Eden Gardens in Kolkata this evening. The match is

scheduled to start at 7.30 PM. Earlier, Gujarat Titans defeated Royal Challengers Bengaluru by 8 wickets at M.Chinnaswamy Stadium in Bengaluru last night. Gujarat Titans comfortably achieved the target of 170 runs losing two wickets in 17.5 overs. Jos Buttler top-scored for Gujarat Titans with an unbeaten 73 off 39 balls. For Gujarat, Mohammed Siraj claimed highest 3 wickets. He was declared player of the Match.

Punjab Kings is currently leading the standings followed by Delhi Capitals on second and RCB on 3rd position.

**<><><>NEELAM/CB/NET/1216**

**TRIPTI::HC EPP 03.04.2025**

**LS - RAHUL - ANURAG**

Leader of Opposition in the Lok Sabha, Rahul Gandhi today raised the issues at Line of Actual Control and the reciprocal tariff imposed on India by the US. Raising the issues during the Zero Hour, Mr Gandhi said, there should be status quo and India should get its land back. On the reciprocal tariff, Mr. Gandhi said, auto and pharmaceutical industries as well as agriculture will be affected by this decision. He asked the government to clarify its move over the US decision. Mr Gandhi was countered by Anurag Thakur of BJP, who accused the Congress of not backing Indian forces during the Doklam incident. He took a dig at Mr Gandhi questioning under which government Aksai Chin was captured by China.

**<><> DIWAKER/DIPENDRA/ MAIL/ 1530**